Rajiv Gandhi University of Knowledge Technologies-Andhra Pradesh

*Catering to the Educational Needs of the Gifted Rural Youth of Andhra Pradesh*

*(Constituted under the A.P Govt. Act 18 of 2008 and recognized as per Section 2(f) of UGC Act, 1956)*

# National Girl Child Day

Date of the program : 24-01-2022
Venue : Kumaram Palle, Government School
Number of Volunteers Participated : Around 50 Members

## Brief overview of the event

The National Girl Child Day is celebrated in India every year on January 24. It was initiated in 2008 by the Ministry of Women and Child Development and the government of India, to spread public awareness about inequities that girls face in Indian society. On this special occasion, NSS team celebrated the National Girl Child Day at Kumarampally village, Government school and educated the girl children about the importance education and health safety precautions

వేంపల్లె : మండలంలోని కుమ్మరాంపల్లె గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం ఇడుపులపాయ ఆర్కెవ్యాలీ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోటేశ్వరి సూచనల మేరకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మునిబాబు, అనూషరాజ్, రామసుబ్బయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల శిశు సంక్షేమం, పోషక ఆహారం గురించి విద్యార్థులకు వివరించారు. బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్కెవ్యాలీ డైరెక్టర్ కసిరెడ్డి సంధ్యారాణి, పరిపాలనాధికారి డాక్టర్ బోగాల కొండారెడ్డి, ఉపాధ్యాయులు రెడ్డి మాలతి, గంగ, సచివాలయ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు చదువుల్లో బాగా రాణించాలి



బద్వేలులో విద్యార్థినులతో మాట్లాడుతున్న జడ్జి ఎస్.సరస్వతి



పులివెందులలో విద్యార్థినులకు మాస్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బద్వేలు రూరల్, జనవరి 24 : బాలికలు క్రమశిక్షణతో మెలుగుతూ చదువుల్లో బాగా రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బద్వేలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఛైర్‌పర్సన్ ఎస్.సరస్వతి పేర్కొన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమె మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో రాణించాలంటే ఉన్నత చదువులే అందుకు దోహదపడతాయన్నారు. అనంతరం బాల్య వివాహాలు, చదువు ప్రాముఖ్యత, బాలల హక్కులు, బాల కార్మికులు వంటి అంశా పై విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు అంకయ్య, వేణుగోపాల్‌రెడ్డి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

**పులివెందులలో (టౌన్):** బాలికలు విలువలతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పులివెందుల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూధన్‌రెడ్డి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక జడ్పీ బాలికల హైస్కూల్‌లో స్నేహిత అమృత హస్తం సేవా సమితి ఆధ్వర్యంలో కొవిడ్ యాక్షన్ కొల్లాబ్, పెయిడ్ ఆర్గనైజేషన్ వారు అందించిన మాస్కులను సూపరింటెండెంట్ బాలికలకు అందించారు. కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు రాజు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

**వేంపల్లెలో:** మండలంలోని కుమ్మరాంపల్లె ఎంపీపీ పాఠశాలలో సోమవారం జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమం ట్రిపుల్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ కోటేశ్వరి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు మునిబాబు, అనూషా రాజ్, రామసుబ్బయ్యలు బాలికలనుద్దేశించి మాట్లాడారు. సందర్భంగా ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ సంధ్యారాణి, ఏఓ కొండారెడ్డిలు ఎన్‌ఎస్‌ఎస్ అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రెడ్డిమాలతి, పంచాయతీ సెక్రటరీ శివకుమార్, అధ్యాపకురాలు శ్రీగంగ పాల్గొన్నారు.

**మైదుకూరులో :** స్థానిక కస్తూర్బా బాలికల విద్యాలయంలో సోమవారం గాయత్రీసేవా సంస్థ ఆధ్వర్యంలో బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు బాల్య వివాహాలు-అనర్థాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అలాగే ఇటీవల గ్రాప్లింగ్ గాయత్రి, షూటింగ్‌లో హరిప్రియ, వీరదీప్తీలు జాతీయ స్థాయిలో బంగారు పతకాలు అందుకోవడంతో వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ నిగినే వెంకటేశ్వర్లు, సీడీపీవో నిర్మలాదేవి, సూపర్ వైజర్లుప్రధానోపాధ్యాయురాలు విజయ పాల్గొన్నారు.

**దువ్వూరులో:** నేటి సమాజంలో బాలికలు అన్ని రంగాల్లో రాణించి లక్ష్యాలు సాధించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి తెలిపారు. సోమవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పుల్లారెడ్డిపేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

epaper.prajasakti.com

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

4/6

## బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలి..

**వేంపల్లె :** పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుని బాలికలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మునిబాబు పేర్కొన్నారు. సోమవారం జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఆర్కేవ్యాలీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కోటేశ్వరి ఆధ్వర్యంలో మండలంలోని కుమ్మరాంపల్లె ప్రాథమిక పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక స్థాయి నుండే విద్య పట్ల ప్రతి బాలిక మక్కువ పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం అధికారులు అనుషా రాజ్, రామసుబ్బయ్య, ఉపాధ్యాయులు రెడ్డి మాలతి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గంగా, విద్యార్థులు పాల్గొన్నారు.